నేటి నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ అవార్డుల మూల్యాంకనం, ప్రాజెక్టు ప్రదర్శనలను హనుమకొండ ప్రశాంతినగర్‌లోని తేజస్వీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు డీఈవో వాసంతి తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని వెల్లడించారు. ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైన 120 మంది విద్యార్థులు వారు గత సంవత్సరం నామినేషన్ చేసుకున్న అంశాలతో ప్రదర్శనలకు హాజరవుతారని చెప్పారు. శనివారం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసామన్నారు. శుక్రవారం హనుమకొండ, కాజీపేట, ఐనవోలు, హసన్‌పర్తి, దామెర, ధర్మసాగర్, ఆత్మకూరు, నడికూడ మండలాలు, శనివారం భీమదేవరపల్లి, వేలేరు, పరకాల, ఎల్కతుర్తి, కమలాపూర్, శాయంపేట మండలాల నుంచి విద్యార్థులను ప్రదర్శనలకు తీసుకొని రావాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. ప్రదర్శనలో భాగంగా సుస్థిర భవిష్యత్, ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు (మిల్లెట్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అండ్ హెల్త్) అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తామని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి తెలిపారు.

'లైంగిక వేధింపులు చేయలేదు'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : హనుమకొండ ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కాలేజీలో తమపై తోటి లెక్చరర్లు ఎవరూ లైంగిక వేధింపులకు పాల్పడలేదని, ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని ముగ్గురు అధ్యాపకురాళ్లు ఒక ప్రకటనలో ఖండించారు. ముగ్గురు మహిళా అధ్యాపకులను విచారించినట్లు ప్రిన్సిపాల్ సింగారపు శ్రీధర్ తెలిపారు. గతంలో కాలేజీ ఆఫీస్ సబార్డినేటర్‌పై జరిగిన సంఘటన విషయమై సదరు అధ్యాపకుడిని, ఆఫీస్ సబార్డినేటర్‌ను విచారించామని, పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు పంపించామన్నారు. అధికారులు సదరు అధ్యాపకుడిపై చర్యలు తీసుకునే అవకాశమున్నదని తెలిపారు.

రేపు చెస్ చాంపియన్ అర్జున్‌కు సన్మానం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : ప్రపంచ చెస్ చాంపియన్ ఇరిగేసి అర్జున్‌ను ఈ నెల 30న హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో చెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు నిర్వాహకులు టీడీ టోని, స్వామిరావు తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, నవంబర్ 28 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూశాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మోక్షా విల్లాస్, విశాల్ మార్ట్, త్రివి స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ ఏరియాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, **MUDIDE RAJITHA** W/o. **TEJESHWAR** (New Name), previously called **BARUPATI RAJITA** (Old Name), and R/o. H.No. 6-6-9/D, Saraswathi Nagar, Road No. 3, Sai Nagar Colony, Gopalpur, Hanamkonda Mdl, Hanumakonda Dist, 506009, TG, India, and solemnly declare.
NTW-000

I, SHASHINDHAR E, R/o. 5-109, Gollawada, Thirumalagiri, Regonda Mdl., Jayashankar Bhupalpally-506 348, TS. Changed My Name as ENDLA SHASHIDHAR, S/o. Endla Cheralu.
NT-326825

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- కలెక్టర్ ప్రావీణ్య
- పరకాలలో పత్తి కొనుగోలు కేంద్రం పరిశీలన

పరకాల : రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

పరకాల, నవంబర్ 28 : పత్తి కొనుగోళ్లలో తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. పట్టణ శివారులోని హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. పత్తి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పత్తిలో తేమను పరిశీలించే విధానం, కొనుగోళ్లు, రైతుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను చేపట్టామన్నారు. జిల్లాలో 4 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 24వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఆర్డీవో నారాయణ పాల్గొన్నారు.

అర్హత కల్పించాలి..

అర్బన్ ప్రాంతాల్లో నివాసముంటున్న వారికి పీఎం విశ్వకర్మ పథకానికి అర్హత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పరకాల 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పీ జయంత్‌లాల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ పథకం పోర్టల్‌లో అర్బన్ ప్రాంతాలైన పరకాల, హనుమకొండ పట్టణాలు కన్పించడం లేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఎంపీడీవో, సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసుల జారీకి ఆదేశం..

దామెర : ఇంటింటి కుటుంబ సర్వే పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఊరుగొండ శివారులోని విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో దామెర, ఆత్మకూరు, శాయంపేట మండలాలకు చెందిన ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు చేస్తున్న కుటుంబ సర్వే సమగ్ర వివరాల నమోదును కలెక్టర్ పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న శాయంపేట ఎంపీడీవో ఫణిచంద్ర, సూపర్‌వైజర్ సునీతపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డేటా ఎంట్రీ తర్వాత సర్వేపత్రాలను ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో భద్రపర్చాలన్నారు. పరకాల ఆర్డీవో నారాయణ, ఆత్మకూరు, దామెర మండలాల ప్రత్యేకాధికారులు రాజేందర్, బాలరాజు, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం..

హనుమకొండ : హనుమకొండను బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించే బాల్య వివాహ రహిత భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా బాల్ వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్య వివాహాలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 100 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, ఈవో సింధూరాణి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, షేర్ ఎన్జీవో కౌన్సిలర్ రాజేశ్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం కప్‌ను విజయవంతం చేయాలి..

సీఎం కప్-2024ను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సీఎం కప్ నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తొలుత గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వేదికయ్యే హనుమకొండ జేఎన్ఎస్‌లోని మైదానాలను సిద్ధం చేయడంతో పాటు వసతికి సంబంధించి మరమ్మతులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. రెజ్లింగ్ హాల్‌ను త్వరగా నిర్మించాలన్నారు. జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. వచ్చే నెల 7,8వ తేదీల్లో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో 10 నుంచి 12వ తేదీ వరకు, 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తెలంగాణ అథ్లెటిక్స్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సారంగపాణి, మహ్మద్ కరీం, క్రీడ సంఘాల బాధ్యులు రమేశ్‌రెడ్డి, శ్యాం, శ్రీనివాస్‌రెడ్డి, దస్రూనాయక్ పాల్గొన్నారు.

ధాన్యం రైతులకు పేమెంట్ చేయాలి..

ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే పేమెంట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా వెంటనే పేమెంట్ చేయాలన్నారు.

కిష్టయ్య వర్ధంతి సభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బండా ప్రకాశ్

కిష్టయ్య వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

న్యూశాయంపేట, నవంబర్ 28 : డిసెంబర్ 1వ తేదీన తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి నిర్వహించాలని కోరుతూ గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్షుడు బయ్య స్వామి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ చొప్పరి సోమయ్య, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగ రాష్ట్ర కో ఆర్డినేటర్ శానబోయిన రాజ్‌కుమార్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య, నగర యువత అధ్యక్షుడు సంగరబోయిన ఉమేశ్ ఉన్నారు.

పంచారామాలకు సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : పంచారామాలకు సూపర్ లగ్జరీ బస్సును గురువారం హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి ప్రారంభించారు. 36 మంది ప్రయాణికులతో కూడిన బస్సును ఆర్ఎం విజయభాను ప్రారంభించారు. డిప్యూటీ ఆర్ఎం కేశరాజు భానుకిరణ్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ పాల్గొన్నారు.

నవీన కాలానికి అనుగుణంగా పరివర్తన ఉండాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : నవీన కాలానికి అనుగుణంగా పరివర్తన ఉండాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కేయూ సెనేట్ హాల్‌లో సోషియాలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ సంబంధాలు దూరమవుతున్న తరుణంలో బోధన, పరివర్తనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న ప్రపంచంలో ప్రతి దాన్ని భౌతికంగా చూడటం సరికాదన్నారు. ఓయూ విశ్రాంత ఆచార్యులు శ్రీనివాసులు, రాములు, వెంకటనారాయణ, ఎస్వీ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటేశ్వర్లు, హనుమంతరావు, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు గణేశ్, అడడ సత్యనారాయణ, మనోహర్, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, యూనివర్సిటీ యూజీసీ యూనిట్ సమన్వయ అధికారి మల్లికార్జునరెడ్డి, ఐలయ్య, స్వర్ణలత పాల్గొన్నారు.

అర్హులకు పట్టాలు అందిస్తా..

న్యూశాయంపేట : అర్హులకు ప్రభుత్వ నియమాలకు లోబడి పట్టాలను అందిస్తామని ఎమ్మెల్యే నాయిని అన్నారు. న్యూశాయంపేట కందులబండలోని భూములపై బండ కార్మికులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. కందిబండ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

వరంగల్, నవంబర్ 28 : పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. గురువారం ఆయన వడ్డేపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులు, ఫార్మసీని పరిశీలించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇచ్చే మందులను పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచాలన్నారు. బుధ, శనివారాల్లో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. మరింత మెరుగైన వైద్య సేవల కోసం ప్రసూతి, ఎంజీఎం ఆస్పత్రులకు పంపించాలని సూచించారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి ఇఫ్తికార్ అహ్మద్, మెడికల్ ఆఫీసర్ మాలిక పాల్గొన్నారు.

వడ్డేపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హసన్‌పర్తి, నవంబర్ 28 : మండలంలోని జయగిరిలో ఐదుగురు లబ్ధిదారులకు రూ.1.38లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులకు గురువారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రభాకర్ పంపిణీ చేశారు. మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, నాయకులు రేణుకుంట్ల అశోక్, సంతోష్, రవి, వెంకటేశ్, కుమార్, స్వామి పాల్గొన్నారు.

బాబా ఆలయంలో రక్తదాన శిబిరం

హనుమకొండ, నవంబర్ 28 : హనుమకొండలోని సాయిబాబా మందిరంలో గురువారం ఎంజీఎం రక్తనిధి డాక్టర్ ఆశాదేవి ఆధ్వర్యంలో మందిర వైద్యుడు ఆకుల వెంకట రమణయ్య పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. భక్తులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేయగా ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రాకం సదానందం, వెయ్యిగండ్ల రమేశ్, డాక్టర్ పూస సురేశ్‌కుమార్, బ్లడ్ మోటివేటర్ మహేశ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ అధికారుల దాడులు

ఎల్కతుర్తి, నవంబర్ 28 : మండలంలోని గోపాల్‌పూర్‌లోని ఇద్దరు ఆర్ఎంపీ వైద్యుల ఇళ్లపై జిల్లా డ్రగ్స్ అధికారులు గురువారం దాడులు చేశారు. ఆర్ఎంపీలు చిదురాల మార్కండేయ, శ్రీపతి మధూకర్ అక్రమంగా మందులను ప్రజలకు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు వరంగల్ జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, అరవింద్ కుమార్ సోదా చేసి సుమారు రూ. 35వేల పైచిలుకు విలువైన మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కేయూ కబడ్డీ మహిళల జట్టుతో వెంకయ్య

కేయూ కబడ్డీ మహిళల టీం ఎంపిక

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు తమిళనాడు కరైకుడి అన్నామలై యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కబడ్డీ (మహిళల) టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో శ్రీకాంత్, శశిరేఖ, మంజుల, నందిని, రాణి, వేదశ్రీ, పూజిత, వైష్ణవి, అక్షర, జీ శిరీష, పీ శిరీష, బిందు ఉన్నట్లు తెలిపారు. వీరికి కోచ్-కం-మేనేజర్‌గా కుమారస్వామి వ్యవహరిస్తారన్నారు.

సఖీ సేవలపై అవగాహన

మడికొండ, నవంబర్ 28 : కుమ్మరిగూడెంలో సఖీ వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు అడ్మిన్‌స్ట్రేటర్ హైమావతి అవగాహన కల్పించారు. సమస్యలు ఉంటే 181 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. కేస్ వర్కర్ వినీల, టైలరింగ్ టీచర్ రేఖ పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే సేవలు మరువలేనివి

- నివాళులర్పించిన దాస్యం, కేయూ వీసీ, ప్రజాప్రతినిధులు, అధికారులు

హనుమకొండ : మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 28 : మహాత్మా జ్యోతిబా పూలే సేవలు మరువలేనివని, సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడని, బడుగు, బలహీన వర్గాలకు విద్యా ప్రదాత అని పలువురు వక్తలు అన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా పూలే వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. దూరవిద్యా కేంద్రంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి వీసీ ప్రతాప్‌రెడ్డి పూలమాల వేశారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు సురేశ్‌లాల్, చిర్రా రాజు, దూరవిద్యా కేంద్రం సంచాలకుడు రామచంద్రం ఉన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పూలే వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి హాజరయ్యారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్‌తో కూడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. వీరేందర్, ప్రవీణ్, రాకేశ్ యాదవ్, ప్రణయ్ పాల్గొన్నారు. ఆత్మకూరులో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి, పెరుమాండ్ల శ్రీనివాస్ పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఉపసర్పంచ్ తనుగుల జంపయ్య ఉన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన కార్యక్రమంలో ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, ముప్పు మహేందర్, అనిల్, శనిగరం వెంకటేశ్, డాక్టర్ రమేశ్ పాల్గొన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ, రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఓబీసీ అసోసియేషన్ జోనల్ అధ్యక్షుడు చంద్రమౌళి, రైల్వే జేఏసీ వైస్ చైర్మన్ మూర్తి, జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు రేండ్ల రమేశ్ పాల్గొన్నారు. శాయంపేట మండలంలోని పత్తిపాకలో పూలే యువజన సంఘం గౌరవ సలహాదారుడు నాగుల పవన్‌కల్యాణ్, అధ్యక్షుడు పిట్టల వికాస్ నివాళులర్పించారు. శాయంపేటలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ దామెర కొండ కొమురయ్య పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని ప్రజా గ్రంథాలయంలో జ్యోతిబా పూలే విగ్రహానికి ఎదులాపురం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు చిట్టంపల్లి అయిలయ్య, ఊసకోయిల ప్రకాశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహానికి అధ్యక్షుడు బొట్ల రమేశ్, నాయకులు రాజారాపు భాస్కర్, కట్కూరి సజ్జన్‌రాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. మడికొండలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్ పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, వస్కుల సంజీవ, జన్ను కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ప్రదీప్

కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభం

నయీంనగర్, నవంబర్ 28 : గోపాలపురం కోమటిపల్లి మెయిన్‌రోడ్డులో వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఏడో శాఖను గురువారం డీసీవో గౌరవ్ నీరజ, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావుతో కలిసి బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్, బ్యాంక్ అధికారి జగన్‌మోహన్, జగన్నాథం, ముత్తిలింగం, పవన్ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

హసన్‌పర్తి, నవంబర్ 28 : హసన్‌పర్తిలోని కస్తూర్బాగాంధీ గురుకుల (కేజీబీవీ) పాఠశాలలో భోజన విరామం సమయంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కనీస వేతనం (ఎంటీఎస్) చెల్లించాలని గురువారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యదర్శి సుధారాణి, ప్రత్యేక అధికారి అనిత పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పల్లా


సోడాషపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు, నవంబర్ 28 : మండలంలోని సోడాషపల్లి గ్రామంలో గురువారం జరిగిన దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జడ్పీటీసీ చాడ సరితా రెడ్డి, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి భూపతిరాజ్ పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు తరలిరండి

కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

హనుమకొండ/దామెర, నవంబర్ 28 : తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన విద్యార్థులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, లాయర్లు, వైద్యులు, వివిధ సంఘాల బాధ్యులు దీక్షా దివస్‌లో భాగస్వాములు కావాలని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అనే నినాదంతో 2009 నవంబర్ 29న ఉద్యమ నేత కేసీఆర్ దీక్ష చేపట్టి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించుకొనేందుకు తరలిరావాలన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలకు కేసీఆర్ చరిత్ర, తెలంగాణ ఉద్యమ ఘట్టాలను తెలిపేందుకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే హనుమకొండలో జరిగే దీక్షా దివస్‌కు ప్రజలు తరలిరావాలని దామెర మండలాధ్యక్షుడు గండు రామకృష్ణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

నెరవేరనున్న వరంగల్ ప్రజల కల

- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ హోదా కల్పించేందుకు అడుగులు

హనుమకొండ, నవంబర్ 28 : త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కల నెరవేరనుంది. విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలో ఏర్పాటు చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు కేంద్రంపై ఒత్తిడి పెంచిన విషయం తెలిసిందే. తాజాగా ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు కాజీపేటకు రైల్వే డివిజన్ హోదా కల్పించేందుకు కార్యచరణ ప్రారంభించింది. ఈ విషయాలను లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రైల్వే శాఖ తెలిపింది.

పెద్దమ్మగడ్డ జంక్షన్‌లో మృతదేహంతో ధర్నా చేస్తున్న స్థానికులు

పెద్దమ్మగడ్డలో మృతదేహంతో ధర్నా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : హనుమకొండలోని పెద్దమ్మగడ్డ జంక్షన్‌లో మృతదేహంతో స్థానికులు ధర్నా చేపట్టారు. పెద్దమ్మగడ్డ దళిత సమాధుల భూమిలో మృతదేహానికి అంత్యక్రియలు జరగకుండా కబ్జాదారులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా శవంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా స్థానికులు కంజర్ల మనోజ్‌కుమార్, పేర్ల మనోహర్ మాట్లాడు